తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శనివారం
ఏప్రిల్ 10 2026



# సాకేత్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడుగా మరాఠా రవీందర్రావు ఎన్నిక

### నూతన కార్యవర్గాన్ని అభినందించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**కాప్రా, ఏప్రిల్ 10 (జనం సాక్షి) :** కాప్రా సర్కిల్ వంపుగూడ డివిజన్ సాకేత్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సాకేత్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడుగా మరాఠా రవీందర్ రావు, ఉపాధ్యాక్షులుగా పి.రెడ్డియ్య, ప్రధాన కార్యదర్శిగా జీ.రాజేశ్వర్ రావు, సంయుక్త కార్యదర్శిగా రామక్రిష్ణ, కోషాధికారిగా చంద్రశేఖర్, కార్యవర్గ సభ్యులుగా జీ.విజయ్ కుమార్, వేణుగోపాల చార్యులు , వై మోహన్ రావు, లక్ష్మి చౌదరి, వెంకట్ రాజ్యం, లక్ష్మన్, విజయ్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన సాకేత్ కాలనీ సంక్షేమ సంఘం కార్యవర్గం శుక్రవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే నూతన కార్యవర్గంకు అభినందనలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు రవీందర్రావు మాట్లాడు తూ అధికారులు, ప్రజాప్రతినిదులు, కాలనీవాసుల సహకారంతో కాలనీ అభివృద్ధికి పాటుపడుతామని తెలిపారు. తనపై నమ్మకంతో తనను ఏకగ్రీవంగా కాలనీ అధ్యక్షుడుగా ఎన్నుకున్న కాలనీవాసులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.



- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఆదేశాలు
- వసతి గృహాలు, రేషన్ షాపులు, ఆసుపత్రి సందర్శన

# విద్యార్థులకు నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించాలి

## హాస్టల్ విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ

**వికారాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 10 (జనం సాక్షి):** సంక్షేమ వసతి గృహాల్లో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఆదేశించారు. శుక్రవారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ ఎస్సి బాలుర వసతి గృహాన్ని సందర్శించి తరగతి గదులు, భోజనశాల, వంటగదులను పరిశీలించారు. వసతి గృహంలో వంటశాల, సామాగ్రి నిల్వగదిని తనిఖీ చేసి, విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, ఆహారం తయారీ సమయంలో సిబ్బంది శుభ్రత నిబంధనలు పాటించాలని సూచించారు. విద్యార్థుల సంఖ్య, సౌకర్యాలు, హాజరు శాతం, మౌలిక వసతులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

తర్వాత జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి, వైద్య సేవలు, సిబ్బంది హాజరు, ఔషధాల లభ్యత, వార్డులు, అత్యవసర విభాగం, ల్యాబ్, ఫార్మసీ తదితర విభాగాలను తనిఖీ చేశారు. రోగులకు సమయానికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రి పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, అవసరమైన ఔషధాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులకు ఆదేశించారు. రోగులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు.

**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99పై సమీక్ష**

ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 13 నుంచి 18వ తేదీ వరకు కొనసాగను న్న 'అరైవ్ - అలైవ్' కార్యక్రమాలను అధికారుల సమిష్టి కృషితో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఆదేశించారు. శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎస్‌పి స్నేహ మేహరా, అదనపు కలెక్టర్లు ఉమా శంకర్ ప్రసాద్, ఇ. వెంకటాచారి, సంబంధిత శాఖల అధికారులతో రోడ్డు సేఫ్టీ సమీక్ష సమావేశం నిర్వహించారు.

రోడ్డు ప్రమాదాలపై ప్రజల్లో చైతన్యం పెంపొందించేందుకు 'అరైవ్ -అలైవ్' కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేయాలని సూచించారు. వార్డు సభ్యులు, సర్పంచులు, కౌన్సిలర్లు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, అన్ని వర్గాల వారిని భాగస్వాములను చేయాలని తెలిపారు.

13వ తేదీన అన్ని గ్రామ పంచాయతీల్లో సర్పంచుల అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించి, రోడ్డు ప్రమాదాల



నివారణకు ప్రతిజ్ఞ చేయించాలని, రోడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. 15వ తేదీన చిల్డ్రన్స్ రోడ్ సేఫ్టీ డే, 16వ తేదీన ప్రభుత్వ ఉద్యోగులు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం, 18వ తేదీన ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారికి కౌన్సిలింగ్ వంటి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో జడ్పీసీఓ శ్రీధర్, డీఎస్‌పి శ్రీనివాస్ రెడ్డి, ట్రాన్స్‌పోర్ట్ అధికారి వెంకట్ రెడ్డి, డీపీఓ జయసుధ, జిల్లా విద్యాధికారి రేణుకా దేవి, ఆర్‌డబి అధికారి శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎస్‌సి వెల్ఫేర్ అధికారి జయపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ రమాదేవి, డీఎంసీఎస్ మురలీకృష్ణ, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ రాజ్యలక్ష్మి తదితరులు కలెక్టర్‌తో పాటు పాల్గొన్నారు.

ప్రభుత్వం విద్యారంగ బలోపేతానికి అనేక కార్యక్రమాలు చేపడుతోందని, విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధన చేయాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

అనంతరం వికారాబాద్ పట్టణంలోని ఇందిరా నగర్ రేషన్ షాప్‌ను ఆకస్మికంగా సందర్శించి, నిత్యావసర సరుకులు, బియ్యం, చక్కెర పంపిణీ విధానాన్ని సమీక్షించారు. స్టాక్ రిజిస్టర్, పంపిణీ రికార్డులు పరిశీలించి, ఏప్రిల్, మే, జూన్ మూడు నెలల బియ్యాన్ని ఒకేసారి తూకం చేసి ఇవ్వాలని సూచించారు. నాణ్యమైన సరుకులు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



# తెలంగాణ ఉపసర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులుగా అవిశిపేట ఆంజనేయులు గౌడ్

**మొయినాబాద్, ఏప్రిల్ 10 (జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్ర ఉపసర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులుగా చిన్నమంగళారం ఉప సర్పంచ్ అవిశిపేట ఆంజనేయులు గౌడ్‌ను నియమించారు. తెలంగాణ రాష్ట్ర ఉప సర్పంచ్‌ల ఫోరమ్ వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం శ్రీనివాస్ రెడ్డి ఆయనకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అల్లం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఆంజనే యులు గౌడ్ గత 10 సంవత్సరాలుగా ప్రజలకు అంకితభావంతో సేవ చేస్తున్నార ని, రాష్ట్ర ప్రజలకు ఇలాంటి నిజమైన ప్రజా సేవకులు అవసరమని కొనియాడారు. ఈ పదవికి ఆయన న్యాయం చేస్తారని పూర్తి నమ్మకం ఉందని తెలిపారు. నూతన రాష్ట్ర అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మాట్లాడు తూ, తనపై ఉంచిన నమ్మకానికి న్యాయం చేస్తానని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అందరు ఉపసర్పంచ్‌లకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాలమణి రాములు, వార్డు మెంబర్లు రమేష్, నిర్మల, మహిపాల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, భిక్షపతి గౌడ్, వెంకటేష్ గౌడ్, శివశంకర్, గ్రామ యువకులు సురేష్, వెంకటేష్, ప్రసాద్, కిరణ్, అనిల్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



# మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య

**చేవెళ్ల, ఏప్రిల్ 10 (జనంసాక్షి) :** చేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామంలో మహనీయుల మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను ఎమ్మెల్యే కాలే యాదయ్య, అంబేద్కర్ సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు జేబీ రాజు, చేవెళ్ల మున్సిపాలిటీ చైర్ పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పామెన రాములు, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, మాజీ సొసైటీ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, దళిత రత్న అవార్డు గ్రహీత బురాన్ ప్రభాకర్, పడాల ప్రభాకర్రప్ప, భులింగం, డా.వైభవ్ రెడ్డి, గ్రామ ప్రజలు, చేవెళ్ల మండల అంబేద్కర్ యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మెడిసిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**శామీర్ పేట్, ఏప్రిల్ 10 (జనం సాక్షి) :** అలియాబాద్ లోని మున్సిపాలిటీ ఆఫీస్ వద్ద మున్సిపాలిటీ చైర్ పర్సన్ కమటం శిరీష కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలు మరియు కంటి పరీక్షలతో పాటు,చెవి, ముక్కు,గొంతు,వరిబీజము, బీజకుట్టు, గడ్డలు, కనతులు, థైరాయిడ్ గడ్డలు,గర్భ సంచికి సంబంధించిన సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చర్మ సమస్యలు, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలు చూసి మందులు ఉచితంగా పంపిణీ చేశారు .ఈ వైద్య శిబిరంలో 110 మందికి షుగర్, బీపీ, టెస్టులు చేశారు. ఆపరేషన్, పరీక్షలు అవసరము ఉన్న వాళ్ళ 32 మందిని రెపర్ రాయడం జరిగింది.వీరిని మెడిసిటీ హాస్పిటల్‌కు తరలించి ఉచిత ఆపరేషన్లు,పరీక్షలు చేయడం జరుగు తుందన్నారు.ఈ వైద్య శిభిర కార్యక్రమంలో కమిషనర్ చంద్రశేఖర్,కౌన్సిల్లర్లు,డాక్టర్లు షిర్ఫా, శితల్, షిఫ, నేను షార్వాణి, మహాలక్ష్మి, మార్కెటింగ్ టీంలీడర్ సత్యనారాయణ, రాజు, రాఘవేంద్ర, బాలకృష్ణ, శంకర్, సంజనలు పాల్గొన్నారు.





# కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

- 84 మంది లబ్ధిదారులకు రూ,84 లక్షల 9 వేల 744 విలువగల చెక్కులు అందజేత
- పార్టీలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తాం
- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**తలకొండపల్లి ఏప్రిల్ 10(జనంసాక్షి):** పేదింటి ఆడబిడ్డల వివాహాలకు అండగా నిలుస్తూ,పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.శుక్రవారం తలకొండపల్లి మండల కేంద్రంలోని దేవకి గార్డెన్‌లో రాష్ట్ర ప్రభుత్వ నుండి మంజూరైన కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కులను ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి పలు గ్రామాలకు చెందిన 84 మంది లబ్ధిదారులకు రూ,1 లక్ష 116,చొప్పున మొత్తం రూ,84 లక్షల 9 వేల 744 రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..తల్లిదండ్రులకు ఆడపిల్లలు భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం వారి వివాహాలకు కానుకగా రూ,1 లక్ష 116 కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా అందిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా కొంత ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ రాష్ట్ర అభివృద్ధి మరియు ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా ముందుకు వెళు_న్నామని పేర్కొన్నారు.కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చిన స్వల్పకాలంలోనే అనేక ప్రజా ప్రయోజనకరమైన పనులను చేపట్టిందని ఆయన తెలిపారు.గృహాలకు 200 యూనిట్ల ఉచిత కరెంటు,మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం,కొత్త రేషన్ కార్డులు,ప్రతి మనిషికి 6 కిలోల సన్నబియ్యం,ఏకకాలంలో రైతులకు 2 లక్షల రుణమాఫీ,ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల కొరకు ఉచిత వైద్యం,ఇందిరమ్మ ఇండ్లు,మహిళలకు వడ్డీ లేని రుణాలు,అందిస్తూ ప్రజా పాలనను కొనసాగిస్తున్నామని అన్నారు.తలకొండపల్లి మండలానికి మొదటి విడత 605 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని, రూ,200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల,వెల్జాల్ లో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు,తలకొండపల్లిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణానికి స్థలం కేటాయించామన్నారు. గ్రామాలలో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తూ మండలాన్ని అభివృద్ధిలో ముందంజలో ఉంచడానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. పార్టీలకతీతంగా సంక్షేమం,అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ బోర్డు మెంబర్ బాలాజీ సింగ్,ఏఎంసీ చైర్మన్ యాట గీత నరసింహ,తహసిల్దార్ రమేష్, ఎంపీడీవో శ్రీకాంత్,ఆర్ ఐ విజయ్ కుమార్,ఏఎంసీ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి,పిఏసిఎస్ మాజీ చైర్మన్ గట్ల కేశవరెడ్డి,మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు,మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రమాదేవి, ఏఎంసి డైరెక్టర్లు వెంకట్ రెడ్డి, అంజయ్య గుప్తా, శ్యాంసుందర్ రెడ్డి, అజీమ్, సర్పంచులు కటికల శేఖర్ యాదవ్,కాసు శ్రీనివాస్ రెడ్డి, మహేష్, రమేష్, సుధాకర్, మల్లేష్, రామకృష్ణ యాదవ్, గుజ్జుల లక్ష్మమ్మ, నాయకులు రమేష్ యాదవ్, బాల్ రెడ్డి, ఆవాంచ నరసింహారెడ్డి, రేణు రెడ్డి,పబ్బతి వెంకటయ్య, అజీజ్, రవీందర్ యాదవ్,రాజేందర్ నాయక్, గోపాల్, శ్రీనివాసరెడ్డి, చెన్నకేశవులు, సురేష్, పవన్ వాల్మీకి, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి సిపిఐ విరాళాల సేకరణ



**అబ్దుల్లాపూర్మెట్ (జనం సాక్షి ):** అబ్దుల్లాపూర్ మెట్టు మండలంలోని ఆర్కే నగర్ శాఖ పరిధిలో త్యాగాల పార్టీకి చేయూతనివ్వాలి అనే నినాదంతో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటికి విరాళాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు, ముఖ్యంగా శ్రామిక వర్గాలు, మంచి స్పందన తెలియజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఐ పార్టీ ఎప్పటికప్పుడు పోరాటం చేస్తుందని, పార్టీ బలోపేతానికి ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా విరాళాలు అందించడం పట్ల నాయకులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి, రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బతి లక్ష్మణ్, అబ్దుల్లాపూర్ మెట్టు మండల కార్యదర్శి అజ్మీరా హరిసింగ్ నాయక్, ఆర్కే నగర్ శాఖ కార్యదర్శి భైరగోని రాజు గౌడ్, సహాయ కార్యదర్శి పేరాల గోపి, అలాగే పార్టీ సీనియర్ నాయకులు కారంపొడి నర్సింహా, ఉప్పలయ్య, మల్లేష్, శోభన్, నర్సింహా, జమీల, శ్రీలత, మల్లిశ్వరి, గంగ, శైలజ, పద్మ, వెంకటమ్మ, ఎల్లేష్, నర్సింగ్ రావు, భవాని, దుర్గ, లక్ష్మి, చాంద్ బీ, అశోక్, రేణుక, అనూష, సంధ్య, రాములమ్మ, నరేష్, శారదా, నర్సమ్మ, కృష్ణ, పుష్ప, అంజమ్మ, లింగమ్మ, ప్రభాకర్, చంద్రమౌళి, మంజుల పాల్గొన్నారు.

# యాడారంలో ఘనంగా ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం



**శామీర్ పేట్, ఏప్రిల్ 10 (జనంసాక్షి) :** అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యాడారంలో షెక్ అయిషా హైమద్ దంపతులకు ప్రజా ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి ,అలియాబాద్ మున్సిపల్ చైర్మన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ ,పలువురు కౌన్సిలర్లు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు కలిసి ప్రభుత్వం 5 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ఈ నూతన గృహాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు అవుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల జీవితాల్లో వెలుగు నింపుతోందని అన్నారు.5 లక్షల రూపాయల సహాయంతో పేద కుటుంబాలు సొంత ఇల్లు అనే కలను నిజం చేసుకుంటున్నాయని, అర్హులైన ప్రతి కుటుంబానికి ఇల్లు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోందని పేర్కొన్నారు.ప్రజల సంక్షేమం,అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుండి పని చేస్తుందని వారు స్పష్టం చేశారు.కాంగ్రెస్ నాయకు లకు లబ్ధిదారురాలు షెక్ అయిషా హైమద్ దంపతులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియ జేశారు.సొంతింటి కల నెరవేర్చిన ప్రజా ప్రభుత్వానికి రుణపడి ఉంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంకి రమేష్,కౌన్సిలర్లు లింగోళ్ల హనుమాన్ దాస్ గౌడ్,సామల జశ్వంత్ రెడ్డి,గాదె వెంకటేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుంకి భిక్షపతి,నాయకులు రాజబోయిన శ్రీనివాస్ యాదవ్,కోడూరి దినేష్,కొమ్ము వినోద్,చిటుకుల రాజశేఖర్ రెడ్డి,లింగోళ్ల శ్రీకాంత్ గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేదల ఆరోగ్యానికి భరోసా

### మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాములు గౌడ్

**బొంరాస్ పేట, ఏప్రిల్ 10 (జనం సాక్షి):** ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తుందని కోస్గి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాములు గౌడ్ అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని ఏర్పుమల్ల గ్రామానికి చెందిన మామిళ్ళ హన్మమ్మకు మంజూరైన రూ.50,500 విలువ చేసే ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును స్థానిక సర్పంచ్ బందెయ్యతో కలిసి బాధితురాలికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాకర్లగండి తండా సర్పంచ్ బాల్య నాయక్,మాజీ ఉప సర్పంచ్ ఎల్లప్ప గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్న నర్సింలు, అనంతయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## జనహృదయ నేత సురేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

### ఆర్బిఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి.



**యాలాల ఎప్రిల్ 10(జనంసాక్షి)** జనహృదయ నేత పిఎసిఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డికి ఆర్బిఓఎల్ సీఈఓ శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం మండలంలోని పిఎసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి నివాసంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకకు ఆర్బిఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. సురేందర్ రెడ్డిచే కేక్‌కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకో వాలని ,మరేన్నో ఉత్తమ పదవులు చేపట్టా లని మనసారా ఆశీర్వదించారు. ఈ వేడుకలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువనాయకులు ఉన్నారు

*వికారాబాద్ జిల్లాలోని దుర్గం చెరువు గ్రామానికి చెందిన రిపోర్టర్ సుందర్ రాజ్ కుమారుని వివాహ వేడుక శుక్రవారం అత్యంత వైభవంగా, ఆనందోత్సాహాలతో జరిగింది. ఈ శుభకార్యానికి వికారాబాద్ జిల్లా పరిధిలోని పలువురు ప్రముఖ రిపోర్టర్లు, జర్నలిస్టులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. సాంప్రదాయ పద్ధతుల్లో జరిగిన ఈ వివాహ వేడుకలో వధూవరులు ఆకర్షణీయంగా అలంకరించబడి అందరి మనసును దోచుకున్నారు. ప్రత్యేకంగా అలంకరించిన వేదిక, పూలతో చేసిన అందమైన డెకరేషన్, దీపాల కాంతులతో కార్యక్రమం మరింత ఆకర్షణీయంగా నిలిచింది. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ పెద్దలు, స్నేహితులు పెద్ద సంఖ్యలో హాజరై కొత్త దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.*

# హత్య కేసు వేగంగా చేధించిన దోమ పోలీసులు

- బడంపల్లిలో అక్రమ సంబంధం కారణంగా హత్య
- అదుపులో 5 మంది నిందితులు
- కట్టెలు, రాళ్లతో కొట్టి చంపిన ఘటన




**పరిగి, ఏప్రిల్ 10 (జనం సాక్షి):** బడంపల్లి గ్రామంలో జరిగిన హత్య కేసును దోమ పోలీసులు వేగంగా చేధించారు. 09.04.2026 సాయంత్రం 5.09 గంటలకు దోమ మండలం బడంపల్లి గ్రామస్తుడు కావాలి మల్కాయ్య డయల్-100కు చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు దండెం చెరువు ఓడ్కా (కాలువ) వద్ద చనిపోయి పడి ఉన్న లాలయ్య (60, యాదవ్) మృతదేహాన్ని గుర్తించారు. దర్యాప్తులో తెలిసిన వివరాల ప్రకారం, మృతుడు లాలయ్య గ్రామంలోని ఒక మహిళతో అక్రమ సంబంధం పెట్టుకోవడంతో ఆమె కుటుంబ సభ్యులు పలుమార్లు హెచ్చరించినా వినకపోవడంతో కక్షతో హత్య చేశారు. 09.04.2026 సాయంత్రం 3 గంటల సమయంలో దండెం చెరువు ఓడ్కా వద్ద లాలయ్య మరియు ఆ మహిళ ఉండగా, నిందితులు నీరటి భాస్కర్ (ఎ1), నీరటి అంజిలయ్య (ఎ2), నీరటి శ్రీనివాస్ ఏ శ్రీను (ఎ3), నీరటి శ్రీశైలం ఏ నరేష్ (ఎ4), నీరటి పద్మమ్మ (ఏ5) అందరూ కలిసి కట్టెలు, రాళ్లతో కొట్టి హత్య చేశారు. పెట్రోల్ పోసి కాల్చేందుకు ప్రయత్నించినా, మృతుడి కుమారులు అక్కడికి చేరుకోవడంతో నిందితులు పరారయ్యారు.

10.04.2026 ఉదయం 12 గంటలకు ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు వారి ఒప్పుకోలు మేరకు హత్యకు ఉపయోగించిన 3 కట్టెలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను న్యాయస్థానం ముందు హాజరు పరచి రిమాండ్‌కు పంపనున్నారు. ఈ కేసును వేగంగా చేధించిన దోమ పోలీస్ సిబ్బందిని పరిగి డీఎస్పి శ్రీనివాసులు అభినందించారు. పరిగి సర్కిల్ సీఐ ఎస్. శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ వసంత్, పీసీలు రమేష్, అహ్మద్, రాజు, పురుషోత్తమ్, మాదవి, బాలజీ తదితరుల సేవలను ప్రశంసించారు.

## సంజయ్ గాంధీ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రాజేశ



**రాజేంద్రనగర్,ఏప్రిల్10(జనంసాక్షి) :** సంజయ్ గాంధీ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కొత్త కమిటీ ఎన్నికలు నిర్వహించగా, అధ్యక్షుడిగా రాజేష్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఎస్. బాలకృష్ణ, విజయ రాఘవ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు రాజేష్ కుమార్ మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. ముఖ్యంగా నీటి సమస్యతో పాటు కాలనీలో ఉన్న అన్ని సమస్యలను పరిష్కరించేందుకు ముందుండి కృషి చేస్తానని, ఎప్పుడూ నివాసితులకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.

## కుమ్మరి కుంట, బాతుల చెరువులను పరిశీలించిన
## ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్



**హయత్ నగర్, ఏప్రిల్ 10 (జనం సాక్షి)** ఉమ్మడి హయత్ నగర్ లోని కుమ్మరి కుంట, బాతుల చెరువుల అభివృద్ధి కొరకై టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్, ఎల్బీనగర్ ఇంచార్జ్ మధు యాష్కి గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి గజ్జి భాస్కర్ యాదవ్, ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఐఏఎస, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఈ ఈ రామకృష్ణ లు క్షేత్ర పరిశీలన చేశారు. కుమ్మరి కుంట కట్ట పైన రోడ్డు నిర్మాణం, బాతుల చెరువు సుందరి కరణ కై జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించారు. ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు నో అబ్జెక్షన్ లెటర్ ఇచ్చిన వెంటనే మేము కుమ్మరి కుంట పై రోడ్డు నిర్మాణ పనులు చేపడతామని, బాతుల చెరువు వాకింగ్ ట్రాకు, ఆహ్లాదమైన పార్క్ అభివృద్ధి చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ ఎమ్ ఆర్ ఓ, హయత్ నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్, ఎస్ ఈ, ఈ ఈ, రెవిన్యూ ఇన్స్పెక్టర్, సర్వేర్, టౌన్ ప్లానింగ్, కార్పొరేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్లు పంపిణీ



**కొడంగల్, ఏప్రిల్ 10 (జనం సాక్షి):**కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నట్లు కొడంగల్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి తిరుపతి రెడ్డి పేర్కొన్నారు.కొడంగల్ ఏరియా డెవలప్మెంట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, రాష్ట్ర గీతాన్ని ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు పిల్లల వివరాలు పౌష్టికాహర పంపిణీ వివరాలను నమోదు చేయడానికి స్మార్ట్ ఫోన్లు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.పిల్లల పోషణలో అంగన్‌వాడీ టీచర్ల పాత్ర ఎంతో ముఖ్యమని, వారు పిల్లలను తల్లిలా చూసుకోవాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. కార్యక్రమంలో కొడంగల్ ఏరియా డెవలప్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్, వైస్ చైర్మన్ శంకర్ నాయక్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అంగన్వాడి టీచర్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపహాడ్ జెడ్పి పాఠశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశ
## ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్



**కుల్కచర్ల, ఏప్రిల్ 10(జనం సాక్షి ):** మండల పరిధిలోని పుట్టపహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులచే ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బోయిని పెద్ద అంజిలయ్య , ఉప సర్పంచ్ లాల్ బహుదూర్ శాస్త్రి హాజరై మాట్లాడుతూ..పదవ తరగతి పరీక్షలను సమర్థవంతంగా రాసి, ఉత్తమ ఫలితాలను సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేంద్ర బహదూర్ మాట్లాడుతూ.. విద్యార్థులు స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ లక్ష్యం దిశగా ముందుకు వెళ్లి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి అన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండి, తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, పాఠశాల చైర్మన్ హైతమ్మ, గ్రామస్తులు హరినాథ్ రెడ్డి, యాదిరెడ్డి, చిల్ల వెంకట్ రాములు, వార్డెన్ రాఘవేందర్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లెల్ల మైసమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ఘనంగా పాల్గొన్న ఎమ్మెల్యే, కాంగ్రెస్ ఇంచార్జి



**ఉప్పల్, రామాంతపూర్, ఏప్రిల్ 10 (జనం సాక్షి)** :రామాంతపూర్ లక్ష్మీనారాయణ కాలనీలో శ్రీ శ్రీ శ్రీ మల్లెల్ల మైసమ్మ, పాల ఉప్పలమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళ వాయిద్యాల నడుమ వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ మండపంలో అర్చకులు వేదాశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. దేవాలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే గారిని శాలువాతో ఘనంగా సన్మానించారు.అదేవిధంగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. కమిటీ సభ్యులు ఆత్మీయ స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఆలయాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ఇలాంటి పునఃనిర్మాణ కార్యక్రమాలు భక్తుల ఆధ్యాత్మిక విశ్వాసాన్ని మరింత బలపరుస్తాయని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి ఎల్లప్పుడూ తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.లక్ష్మీనారాయణ కాలనీలో ఆలయ పునఃనిర్మాణంతో పాటు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. స్థానిక ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి, మనవల పరమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు పరిష్కరించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం



**నిజాంపేట్ ఏప్రిల్ 10 (జనం సాక్షి)**కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని ప్రజా సమస్యలను ఎప్పటకప్పుడు పరిష్కరించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ నిజాంపేట్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి తెలిపారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సర్కిల్ పరిధిలోని బాచుపల్లి ప్రాంతం ,కౌసల్య కాలనీలో హెచ్ఎల్‌జి హాస్పిటల్ నుంచి సూర్యా గ్లోబల్ స్కూల్ వరకు రూ.60 లక్షల జిహెచ్ఎంసి నిధులతో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిజాంపేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు.
ఈ రోడ్డు నిర్మాణంతో కౌసల్య కాలనీ వాసులకు, విద్యార్థులకు ,రాకపోకలకు పెద్ద ఎత్తున ఉపశమనం కలగనుందని తెలిపారు, ఇటీవలరం కౌసల్య కాలనీ వాసులు, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి దృష్టికి తమ సమస్యలను తీసుకు వెళ్లడంతో ఈ అభివృద్ధి పనులకు చొరవ చూపిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చోరువతో లక్షలు నిధులు వెచ్చిస్తున్న కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పనుల పై ప్రజల సమస్యల పట్ల అండగా కొనసాగిస్తుందని తెలిపారు. అలాగే ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు కాలనీవాసులు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కాలనీవాసులు మరియు తదితరులు పాల్గొన్నారు

# కళారూపాల సృష్టికర్త కానూరి

### ప్రముఖ సంపాదకులు సతీష్ చందర్



**ముషీరాబాద్, ఏప్రిల్ 10 (జనం సాక్షి):**
లలిత కళారూపాలను, జానపదాలను విప్లవీకరించిన సాహిత్యకారుడు, కళారూపాల సృష్టికర్త కానూరి వెంకటేశ్వరరావు అని ప్రముఖ సంపాదకులు సతీష్ చందర్ వివరించారు. ఈ మేరకు శుక్రవారం అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఏడవ రాష్ట్ర మహాసభ సందర్భంగా హైదరాబాదులోని టీ అంజయ్య భవన్ నుండి సుందరయ్య విజ్ఞాన కేంద్రం వరకు కళాకారుల ప్రదర్శన నిర్వహించారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభకు అరుణోదయ రాష్ట్ర అధ్యక్షులు పీ వేణు అధ్యక్షతన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసు అమరవీరుల సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టి అమరులకు ఘనంగా నివాళు లర్పించారు. ఈ సభకు ముఖ్య వక్త గా హాజరైన సతీష్ చందర్ మాట్లాడుతూ.. నాలుగు తరాలను చదివిన నాలుగో తరగతి విద్యార్థి కానూరి వెంకటేశ్వరరావు అని, విప్లవోద్యమంలో, ప్రత్యేకించి కళా సాహితీకారులు చివరివరకు కొనసాగడం చాలా అరుదన్నారు. ఎర్ర జెండా నీడన ఎదిగి ఎర్రజెండాలు తన ఎదలపై కప్పుకుని వెళ్లిన కానూరి సాహిత్య కళారూపాలలో చిరంజీవిగా నిలిచాడన్నారు. తను సృజించని రంగం, తడవని కళారూపం లేదంటే అతిశయక్తి కాదన్నారు. సి.పి.ఐ నుండి సి.పి.ఐ (ఎం-ఎల్) వరకు నాలుగు తరాలకు తన పదునైన వ్యంగ్యంతో ఉద్రూతలూగించారనీ చెప్పారు. ఎందరో కళాకారులను తయారుచేసిన అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపకుడు అయిన కామ్రేడ్ కానూరి అందరికీ తాత గానే తెలుసు అన్నారు. సాహితీ కళ రూపాలను విప్లవోద్యమం కొరకే వినియోగించిన సృష్టిలో కానూరి తాత ఆట, పాట, మాటలు చిరునామా. ఈ శతాబ్దపు సాహితీరూపాలకు పతాక శీర్షికగా విశ్లేషించారు. ఈ బహిరంగ సభలో అరుణోదయ నాగన్న, రాయ కృష్ణ, యశ్ పాల్, యోచన,లేల్లె సురేష్, జి.ఝాన్సీ, కే.గోవర్ధన్, కానూరు వెంకటేశ్వరరావు కుమార్తె బేబీ, అరుణోదయ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉదయగిరి, ఇదంపాక శ్రీశైలం, బతుకుల రాజన్న, కే. సైదులు సహాయ కార్యదర్శిలు అబ్బులు,చిరంజీవి,స్వప్న, వరంగల్ రవి. రాష్ట్ర నాయకులు బొగ్గారపు వెంకన్న, కిషన్ నాయక్,ఉదయ్,శ్రీను, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను నక్సలైట్ పేరుతో వేధింపులు మానుకోవాలి



**హయత్ నగర్, ఏప్రిల్ 10 (జనం సాక్షి)**గత కొన్ని వారాలుగా దళిత ప్రొఫెసర్ సూరేపల్లి సుజాతను, దళిత విద్యార్థి కరికే మహేష్ లను అర్బన్ నక్సలైట్లుగా చిత్రీకరించి వేధించడాన్ని తక్షణమే ఆపివేయాలని తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ప్రొఫెసర్ కె. చక్రధరరావు, ప్రొఫెసర్ జి. హరగోపాల్, ప్రొఫెసర్ కె. లక్ష్మీనారాయణలు డిమాండ్ చేశారు. కొంతమంది విద్యార్థులు కలిసి సోషియాలజీ డిపార్ట్మెంట్ హెడ్ గా ఉన్న ప్రొఫెసర్ సూరే పల్లి సుజాతను, ఎకనామిక్స్ విభాగ విద్యార్థి కరికే మహేష్ లను ఏ ఆధారాలు లేకుండా మావోయిస్టు పార్టీతో సంబంధాలు ఉన్నాయని, అర్బన్ నక్సలైట్లని కలెక్టరుకు, పార్లమెంటు సభ్యులకు ఫిర్యాదులు చేస్తూ వివిధ మాధ్యమాలలో అసత్య ప్రచారం చేస్తున్నారు.అన్ని అర్హతలు అనుభవం ఉన్నప్పటికీ డీన్ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ గా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్న దళిత మహిళా ప్రొఫెసర్ ను తొలగించడం కక్షపూరిత చర్య కింద వస్తుంది. ఈ పరిణామాల వలన గ్రామీణ ప్రాంతాల నుండి, దళిత, ఆదివాసీ సమూహాల నుండి వచ్చి చదువుకుంటున్న ఈ యూనివర్సిటీ అకాడమిక్ వాతావరణం కలుషితమై, విశ్వవిద్యాలయ స్వయంప్రతిపత్తి దెబ్బ తింటూ ఉన్నదని వారు అన్నారు. విశ్వవిద్యాలయాల స్వయంప్రతి, విద్యా విషయక స్వేచ్ఛ, భావ ప్రకటన స్వేచ్ఛలను కాపాడవలసిన వైస్ ఛాన్స్ లర్ మౌనంగా ఉండడం సరికాదు. విద్యా వ్యాపారీకరణ, అతికేంద్రీకరణ, మత ఉన్మాదం పెరుగుతున్న ఈ కాలంలో అణగారిన వర్గాల నుండి వచ్చిన ప్రొఫెసర్ అందులో మహిళా ప్రొఫెసర్ ను వేధించడం లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత యూనివర్సిటీ పాలన యంత్రాంగానికి ఉన్నది. ఇప్పటికైనా ఇటువంటి నిరాధారమైన ఆరోపణలు, వేధింపులు, కక్ష పూరిత చర్యలు మానుకొని యూనివర్సిటీ స్వయం ప్రతిపత్తి, అకాడమిక్ వాతావరణం కాపాడాలని వారు వైస్ ఛాన్స్ లర్ ను కోరారు.

# దివ్యాంగులకు ఉపాధి కల్పించాలన్నదే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం

## ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి



చేవెళ్ల, ఏప్రిల్ 10( జనంసాక్షి) కేంద్ర ప్రభుత్వం దివ్యాంగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతుందని చేవెళ్ల ఎంపి.కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలోని ఐసీడీఎస్ ప్రాంగణంలో ఆర్టిఫిషియల్ లింబ్స్ మాన్యుఫాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా దివ్యాంగులకు సహాయ పరికరాలను పరికారాలను, సైకిళ్లను చేవెళ్ల ఎమ్మెల్యే కాలేయాదయ్య, మాజీ ఎమ్మెల్యే కెఎస్. రత్నం, చేవెళ్ల ఆర్డీవో పార్థసింహారెడ్డితో కలిసి చేవెళ్ల ఎంపీ.కొండా విశ్వేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వారి సహాయ సహకారంతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపి.విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వమన్వయంతో కలిసి పని చేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రందేశంలోనే అత్యదికంగా అవసరం ఉన్నదానికంటే 7 రేట్లు వరి పండిస్తున్నారని అన్నారు. రైతులు పండించిన ప్రతి వరి గింజను కేంద్ర ప్రభుత్వం రూ.30 వేల కోట్లతో కొనుగోలు చేసిందన్నారు. ఈ ఏడాది కూడా వరి కొనుగోలు చేస్తుందన్నారు. దేశంలోనే అత్యదికంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రైతులు యూరియా అదికంగా వాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అందించే ఆయా పథకాల ద్వారా ప్రతి రైతు కుటుంబానికి ఏడాదికి రూ.1 లక్ష 25 వేల చొప్పున అందిస్తుందన్నారు. దేశంలో రాష్ట్రానికి నష్టం కలిగించే ప్రాజెక్టులను తీసుకువస్తే మొట్టమొదటగా తానే అడ్డుకుంటానాని చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులను మళ్లీ కాం గ్రెస్ ప్రభుత్వం చేస్తే మొట్టమొదటగా తనే అడ్డుకుంటానాని స్పష్టం చేశారు. మంచి పనులు ఏవరు చేసిన గుర్తించాలన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం పేరు మార్చి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ పథకంగా అమలు చేస్తుందన్నారు. ఇందులో కేంద్రం ఇళ్ల నిర్మాణాలకు నిధులు అందిస్తుందన్నారు. రాజకీయ పార్టీలు వ్యక్తుల పేర్లు పెట్టడం సరికాదని అభిప్రాయం వ్యక్తం చేశారు. దివ్యాంగులకు అవకాశం ఇస్తే ఏదైన సాధిస్తారని చెప్పారు. కేంద్ర కేంద్ర రాజకీయ పార్టీలకు అతీతంగా కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంతకు ముందు చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ.. దివ్యాంగుల సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల చేయూత నిస్తుందన్నారు. తొందరలోనే దివ్యాంగులకు బ్యాట్రీ స్కూటీలను అందిచబోతున్నట్లు చెప్పారు. దివ్యాంగులకు అన్ని విదాల అండగా ఉంటామన్నారు. దివ్యాంగుల జీవితాల్లో స్వయం సమృద్ధి తీసుకురావడానికి ఇలాంటి సహాయ పరికరాలు ఎంతో ఉపయోగపడతాయని, ప్రభుత్వం వారి సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ సమావేశంలో డీజీఎం, చేవెళ్ల తహసీల్దార్ బి.కృష్ణయ్య, సీడీపీ ఎస్పీ, చేవెళ్ల, శంకర్పల్లి మున్సిపాలిటీల చైర్మన్లు సమతా వెంకట్ రెడ్డి, సాత ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ రాములుగౌడ్, కౌన్సిలర్లు ఎం. కళ్యాణి, మీనాక్షి, మంగమ్మ, మాధవి, మనిషా రెడ్డి, గోపాల్ రెడ్డి, పైండ్ల మధుసూధన్ రెడ్డి, దూత మల్లేష్, మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ శ్రీనివాస్, చేవెళ్ల మున్సిపల్ కాంగ్రెస్, బీజేపీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, అనంతరెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్లు దేవర వెంకట్ , గోనే ప్రతాప్ రెడ్డి, నాయకులు శంకర్, యాదగిరి, ప్రభాకర్ టేకులపల్లి శ్రీనివాస్, శ్రీకాంత్, సర్పంచ్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# లాలాపేటలో ఘర్షణ... దాడిలో వ్యక్తి మృతి

**సికింద్రాబాద్(జనంసాక్షి):** లాలాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని లాలాపేట ఇందిరానగర్ కాలనీలో జరిగిన ఘర్షణలో ఒకరు మరణించగా మరొకరు గాయాల పాలయ్యారు. లాలాగూడ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఇందిరా నగర్కు చెందిన దిలీప్ ముదిరాజ్ (35) తన సోదరుడు సాయికుమార్తో కలిసి గురువారం రాత్రి అదే ప్రాంతానికి చెందిన బాలకృష్ణ యాదవ్ ఇంటికి వెళ్లి తలుపు కొట్టారు. తలుపు తీసిన వెంటనే బాలకృష్ణ కళ్లలో కారంపొడి చల్లి, అతని ఒంటిపై పెట్రోల్ పోసి నిప్పంటించే ప్రయత్నం చేశారు. అది గమనించిన స్థానికులు అడ్డుకుని వారిని అక్కడి నుంచి పంపించారు. ఈ ఘటన తెలుసుకున్న బాలకృష్ణ కుమారుడు ఫణీంద్ర (25), అతని బంధువు రాకేష్ యాదవ్ తో కలిసి ఆగ్రహంతో వెళ్ళి దిలీప్, సాయికుమార్లపై కర్రతో దాడి చేశారు. ఈ దాడిలో ఫణీంద్ర కర్రతో దిలీప్ తలపై తీవ్రంగా కొట్టడంతో అతడు రక్తస్రావంతో కుప్పకూలాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని దిలీప్ను ఆస్పత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం అతడు మృతి చెందాడు. సాయికుమార్ ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు ఫణీంద్ర, రాకేష్ యాదవ్లపై హత్య కేసు నమోదు చేశారు. అలాగే బాలకృష్ణపై పెట్రోల్ పోసి నిప్పంటించే ప్రయత్నం చేసిన సాయికుమార్పై హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. హత్యకు గల కారణాలను మాత్రం పోలీసులు బయటపెట్టడంలేదు

# హిందూ స్మశాన వాటిక అభివృద్ధి పనులను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్, ఏప్రిల్ 10 (జనం సాక్షి)**హయత్ నగర్ డివిజన్ పరిది లోని బంజారా కాలనీ లో హిందూ స్మశాన వాటికలో సుమారు 6 కోట్ల రూపాయల వ్యయంతో చేపడుతున్న అభి వృద్ధి పనులను తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లా డుతూ స్మశాన వాటికలో జరుగుతున్న పనుల పురోగతి, నాణ్యతపై సమగ్రంగా పరిశీలించి, పనులు మరింత వేగవంతంగా, నాణ్యంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండే విధంగా అభివృద్ధి పనులు చేపట్టాలని పేర్కొన్నారు.స్మశాన వాటికలో అంతర్గత రహదారులు, విద్యుత్ దీపాలు, తాగునీటి సదుపాయం, శుభ్రత నిర్వహణ, పారిశుద్ధ్య వసతు లు, ఇతర అవసరమైన సౌకర్యాలను మెరుగుపరచడం పై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రజలు ఇబ్బందులు లేకుండా వినియోగించుకునే విధంగా సమగ్ర అభివృద్ధి జరగాలని అన్నారు. స్థానిక ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటూ, వారి అవసరాలకు అనుగుణంగా పనులు చేపట్టడం ఎంతో ముఖ్యమని అభిప్రాయపడ్డారు. అభివృద్ధి పనులు సమయానికి పూర్తి అయ్యేలా సంబంధిత వారంతా కృషి చేయాలని సూచించారు.

# విద్యార్థులు స్వయం కోర్సులలో విజయం సాధించడం అభినందనీయం : ప్రిన్సిపాల్ డాక్టర్ ఇశ్రత్




**శామీర్ పేట్, ఏప్రిల్ 10(జనం సాక్షి )**టిజిఎస్డబ్ల్యుఆర్డిసి శామీర్ పేట్ మహిళా కళాశాలకు చెందిన నలుగురు విద్యార్థులు స్వయం వేదికపై బ్యాంకింగ్ అండ్ ఇన్సూరెన్స్, ఏఐ ఇన్ అకౌంటింగ్ కోర్సులను పూర్తి చేసి సర్టిఫికేట్లు పొందినందుకు గర్వంగా ఉందని మహిళ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇశ్రత్ అన్నారు.బ్యాంకింగ్ అండ్ ఇన్సూరెన్స్: ఇది 8 వారాల కోర్సు బ్యాంకింగ్ ప్రాథమికాలు, ఆ ర్బీఐ నిబంధనలు, డిజిటల్ బ్యాంకింగ్, ఇన్సూరెన్స్ పాలసీలు, రిస్క్ మేనేజ్మెంట్ మరియు క్లెయిమ్స్ సెటిల్మెంట్లను కవర్ చేస్తుందన్నారు.ఏఐ ఇన్ అకౌంటింగ్ అనేది 8 వారాల కోర్సు అకౌంటింగ్లో ఏఐ పాత్రను విశ్లేషిస్తుంది, బుక్కీపింగ్, ఫినాన్షియల్ అనలిటికల్ టెక్నిక్స్, టాక్స్ ప్రిపరేషన్ మరియు సిస్టమ్స్ ఇంటిగ్రేషన్లను కవర్ చేస్తుందని పేర్కొన్నారు.స్వయం స్టడీ వెబ్స్ ఆఫ్ యాక్టివ్-లర్నింగ్ ఫోర్ యంగ్ అస్పైరింగ్ మైండ్స్ అనేది భారత ప్రభుత్వం అందించే మాసివ్ ఓపెన్ ఆన్లైన్ కోర్స్ ఇది విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు నిపుణులకు ఉచితంగా కోర్సులను అందిస్తుందన్నారు. ఇంత మంచి కోర్స్ ను విజయ వంతంగా మంచి పెర్సెంటేజ్ తో పూర్తిచేసారు. ఈ విజయం వారి భవిష్యత్తుకు పునాది వేస్తుందని కళాశాల ప్రిన్సిపల్ డా ఇష్రత్ విద్యార్థులను అభి నందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా.స్రవంతి అధ్యాపకులు రాజ్యలక్ష్మి, రజని ఇతర అధ్యాపక బృందం పాల్గొని విద్యార్థినులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# అప్పాయి పల్లి గ్రామంలో పంటల పరిశీలన

**కొడంగల్ ,ఏప్రిల్ 10 (జనం సాక్షి):**కొడంగల్ మండలంలోని అప్పాయి పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో కేంద్ర గణాంక శాఖ సూపర్వైజర్ ప్రభాకర్ గారు మరియు వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి ఇస్సాక్ హెరాల్డ్ గారు కలిసి పంటలను పరిశీలించారు.వ్యవసాయ విస్తరణ అధికారి ఆన్లైన్లో నమోదు చేసిన పంటలను వారు పొలాల్లో ప్రత్యక్షంగా పరిశీలించి, రైతులకు అవసరమైన సలహాలు మరియు సూచనలు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నమోదు చేసిన ఈ వివరాలను కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు పంపించడం జరుగుతుందని, దాని ఆధారంగా పంట కొనుగోలు మరియు మద్దతు ధరలు లభిస్తాయని తెలిపారు.రైతులు తమ పంటలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, లేకపోతే పంట కొనుగోలు సమయంలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు మరియు ఇతర రైతులు పాల్గొన్నారు.

